సాక్షి బాపట్ల

ఆదివారం । 18 । ఫిబ్రవరి । 2024



దుర్గమ్మ సేవలో గోపీచంద్

ఇంద్రకీలాద్రి: హీరో గోపీచంద్ ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను శనివారం దర్శించుకున్నారు. తన సినిమా విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు చేయించారు.



భావనాఋషి కల్యాణ మహోత్సవాలు

తెనాలిటౌన్: భావనాఋషి స్వామివారి కల్యాణ మహోత్సవాలు వైభవంగా జరిగాయి. పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పాల్గొన్నారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 517.30 అడుగుల వద్ద ఉంది. సాగర్ జలాశయం నుంచి ఎస్ఎల్‌బీసీకి 1,350 క్యూసెక్కులు విడుదలవుతోంది.

న్యూస్‌రీల్

పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలి

నరసరావుపేట ఈస్ట్: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు ఈనెల 29వ తేదీలోగా తమ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్‌ను ట్రెజరీ కార్యాలయంలో అందజేయాలని ఏటీఓ మౌలాలి, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మానం సుబ్బారావు, కార్యదర్శి సీసీ ఆదెయ్య శనివారం తెలిపారు. అలాగే పెన్షనర్ అసోసియేషన్ కార్యాలయంలో బయోమెట్రిక్, ఐరిష్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్ అందించవచ్చని తెలిపారు. నరసరావుపేట ట్రెజరీ కార్యాలయం పరిధిలో 3231మంది పెన్షనర్లు ఉండగా, ఇప్పటి వరకు 2511 మంది మాత్రమే లైఫ్ సర్టిఫికెట్లు అందజేశారని వివరించారు.

విజయకీలాద్రిపై హయగ్రీవ హోమం



తాడేపల్లిరూరల్: సీతానగరం విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై 7వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం హయగ్రీవ హోమం నిర్వహించారు. జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్వాహకులు పురాణం వెంకటాచార్యులు మాట్లాడుతూ త్రిదండి చిన్నశ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామి పరిపూర్ణ మంగళశాసనాలతో త్రిదండి దేవనాథరామానుజ జీయర్‌స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో సకల కార్యసిద్ధికి హయగ్రీవ హోమం, పూర్ణాహుతి నిర్వహించామని, కలియుగ ప్రత్యక్ష దైవం, విజయకీలాద్రి వాసుడైన వేంకటేశ్వరస్వామిని ఉదయం హనుమద్ వాహనంపై, సాయంత్రం హంస వాహనంపై ఊరేగించి భక్తులకు దర్శనం కల్పించామన్నారు.

21న తెలుగు పద్యాల పోటీలు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): విద్యార్థుల్లో తెలుగు భాషపై ఆసక్తి కలిగించేందుకు ఈ నెల 21న తమ కళాశాల తెలుగు విభాగం, ముమ్మనేని సుబ్బారావు సిద్ధార్థ కళాపీఠం సంయుక్తంగా సిద్ధార్థ ఆడిటోరియంలో తెలుగు పద్యాల పోటీలు నిర్వహిస్తున్నాయని పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రమేష్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పాఠశాల స్థాయిలో ఐదు నుంచి పదో తరగతి వరకు ఒక విభాగం, కళాశాల స్థాయిలో ఇంటర్మీడియెట్, డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కళాశాల విద్యార్థులు మరొక విభాగంగా పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రవేశ రుసుం లేదని, ఆ రోజు ఉదయం పది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోటీలు జరుగుతాయని వివరించారు. ప్రాచీన పద్య, శతక కవులు రాసిన రెండు తెలుగు పద్యాలను ఆలపించి, వాటి భావాన్ని వివరించాలని తెలిపారు. ప్రతి పాఠశాల, కళాశాల నుంచి గరిష్ఠంగా ఐదుగురు పాల్గొనవచ్చని సూచించారు. ఆసక్తి ఉన్నవారు ఈ నెల 20వ తేదీ సాయంత్రం ఐదు గంటల్లోపు 83748 65621 నంబరులో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

కృష్ణలంక(విజయవాడతూర్పు): విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయని ఏపీ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేష్‌కుమార్ అన్నారు. గవర్నర్‌పేటలోని ఎం.బి.విజ్ఞాన కేంద్రంలో శనివారం ఎడ్యుకేషనల్ ఎపిఫని ఆధ్వర్యంలో నిర్వహించిన మెరిట్ టెస్ట్–2024లో రాష్ట్ర స్థాయి విజేతలుగా నిలిచినా విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం జరిగింది. సురేష్‌కుమార్ మాట్లాడుతూ.. విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని, సాంకేతికపరంగా అద్భుత ఆవిష్కరణలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు చదువులో రాణిస్తూ, సైన్స్ అండ్ టెక్నాలజీలో ఏం మార్పులు వస్తున్నాయో ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు ఎడ్యుకేషనల్ ఎపిఫని సంస్థ మెరిట్ టెస్ట్ నిర్వహించి ట్రోఫీలు, నగదు బహుమతులు అందించడం హర్షణీయమన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. సంస్థ కన్వీనర్ రామచంద్రమూర్తి ఉన్నారు.

పార్టీ ద్రోహులను క్షమించం

- అందరం ఏకతాటిపై ఉండి చిన హనిమిరెడ్డిని గెలిపించుకుంటాం
- నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీకి పెరుగుతున్న ఆదరణ
- మేదరమెట్ల, బల్లికురవ, జే.పంగులూరు మండల నాయకులు

మేదరమెట్ల: పార్టీకి వెన్నుపోటు పొడిచే వారిని ప్రజలు ఎన్నడూ క్షమించరని.. అలాంటి వారిని తరిమితరిమి కొట్టాలని వైఎస్సార్ సీపీ కొరిశపాడు నాయకులు పిలుపునిచ్చారు. కొరిశపాడు మండలం మేదరమెట్ల గ్రామ పార్టీ కార్యాలయం వద్ద శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వైఎస్సార్ సీపీ నాయకులు మాట్లాడుతూ బాచిన చెంచుగరటయ్య ఆయన తనయుడు కృష్ణచైతన్యపై విమర్శల వర్షం కురిపించారు. పార్టీలో ఉంటూనే పక్క పార్టీవారితో కుమ్మక్కై దోపిడీ కార్యక్రమాలు చేయడంలో వారికి వారే సాటి అన్నారు. చైతన్య ఇన్‌చార్జిగా ఉన్న సమయంలో వెనుకబడిన వర్గాలకు ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. పార్టీలో ఉండి అక్రమంగా సంపాదించుకున్న ప్రతి పైసాను తిరిగి వసూలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పార్టీ నమ్మి తనకు పదవి ఇస్తే తల్లిపాలు తాగి రొమ్ము గుద్దినట్లు వ్యవహరించడం ఎవరూ క్షమించరని అన్నారు. పార్టీలు, కులాలు, వర్గాలకు తావివ్వకుండా అర్హత ఒక్కటే ప్రామాణికంగా పథకాల లబ్ధిని అందజేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్న ఒక్కడే అన్నారు. సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి ప్రతి ఒక్కరి పట్ల సోదరభావాన్ని కనబరుస్తూ ఏ సమస్య ఉన్నా వాటిని తక్షణమే పరిష్కరించే దిశగా పనిచేస్తున్న వ్యక్తిగా ఇప్పటికే గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.



బల్లికురవలో మాట్లాడుతున్న ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మేదరమెట్ల వైఎస్సార్ సీపీ నాయకులు

అలాంటి వ్యక్తిని గెలిపించుకుంటే గ్రామంలో ఎలాంటి సమస్యలూ ఉండవని, తద్వారా నియోజకవర్గం అభివృద్ధి చెందేందుకు దోహదపడుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కొరిశపాడు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

తల్లి రొమ్మునే గుద్దిన...

బల్లికురవ: పదవులు అనుభవించి పార్టీ మారి తల్లి రొమ్మునే గుద్దిన బాచిన కృష్ణచైతన్య, గరటయ్య వల్ల పార్టీకి ఎలాంటి నష్టం వాటిల్లదని బల్లికురవ ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సచివాలయ, వలంటీర్ వ్యవస్థతో పార్టీలకతీతంగా అందిస్తున్న సంక్షేమ పథకాల వల్లే అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డికి గ్రామగ్రామాన బ్రహ్మరథం పడుతున్నారన్నారు. 70 రోజులుగా ఐదు మండలాల్లో కుటుంబ సభ్యుడిగా ఆరాధిస్తూ రోజురోజుకు పార్టీలో చేరికతో గ్రాఫ్ పెరుగుతుందని ఎంపీపీ అన్నారు. కార్యకర్తలు, ఓటర్లు జగన్‌మోహన్‌రెడ్డి వెంటే ఉన్నారని రెండోసారి ముఖ్యమంత్రి కావటం ఖాయమని ఎంపీపీ అన్నారు. విలేకర్ల సమావేశంలో జెడ్పీటీసీ చింతల అంజలి, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ శ్రీనువలి, పార్టీ మండల ఇన్‌చార్జి పానెం బ్రహ్మారెడ్డి వివిధగ్రామాల సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేస్తాం..

జే.పంగులూరు: మొదటి నుంచి వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులు గరటయ్య నాయకత్వాన్ని వ్యతిరేకిస్తున్నట్లు మాజీ ఏఎంసీ చైర్మన్ పులికం కోటిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ స్వయంపు హనుమంతరావు అన్నారు. పంగులూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం మండల కన్వీనర్ హనుమంతరావు అధ్యక్షతన విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో వారు మాట్లాడుతూ గరటయ్యకు అద్దంకి ఇన్‌చార్జి ఇచ్చిన తరువాత వైఎస్సార్ సీపీ నాయకులను, కార్యకర్తలను పూర్తిగా దూరం పెట్టాడన్నారు. గతంలో టీడీపీ నాయకులతో ఉన్న సంబంధాలతో వారిని వైఎస్సార్ సీపీ నాయకులను చేసి, వారికే పదవులు కట్టబెట్టారన్నారు. కృష్ణచైతన్య ఇన్‌చార్జి అయిన తరువాత పార్టీ వారిని ఇబ్బందులకు గురిచేశారన్నారు. తండ్రీ, కొడుకులు పార్టీ మారడంతో పార్టీకి పట్టిన దరిద్రం పోయిందని పేర్కొన్నారు. ఎంతమంది పార్టీ నుంచి వెళ్లినా నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేస్తామన్నారు. సమావేశంలో ఎంపీపీ తేళ్ల నాగమ్మ, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ సందిపోగు బుజ్జి, బీసీ విభాగం మండల కన్వీనర్ చక్రవరం భాస్కర్‌రాజు, రాష్ట్ర వడ్డెరాజులు సంఘం డైరెక్టర్ పల్లపు రాము, పార్టీ మండల ఇన్‌చార్జి బెజ్జ శ్రీనివాసరెడ్డి, మండల ప్రచారం కమిటీ అధ్యక్షుడు లోకిరెడ్డి కృష్ణారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు ఆంజనేయులు, మండల నాయకులు గాదె బ్రహ్మారెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు హాజరయ్యారు.

ఉమ్మడి జిల్లాలో సంక్షేమ వెల్లువ

జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా



గుంటూరు ఎడ్యుకేషన్: సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పరుగులు పెట్టిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ప్రతి ఇంటికీ లబ్ధి చేకూర్చారని జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా పేర్కొన్నారు. శనివారం జెడ్పీ క్యాంపు కార్యాలయంలో హెనీ క్రిస్టినా మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ జగన్ సారథ్యంలో వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనే తిరిగి విజయదుందుభి మోగిస్తుందని అన్నారు. నాలుగేళ్ల 10 నెలల కాలంలో ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా 91 లక్షల మందికి రూ.30 వేల కోట్ల లబ్ధి చేకూరడం చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగిన విషయమన్నారు. అవినీతికి తావు లేకుండా డీబీటీ పద్ధతిలో లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు జమచేయడం ద్వారా సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వ పాలనలో పారదర్శకతకు పెద్దపీట వేశారని అన్నారు. లక్షల మందికి మేలు చేసిన ప్రభుత్వం దేశంలోనే ఎక్కడా లేదని స్పష్టం చేశారు.

- వరికేపూడిశెల ప్రాజెక్టుకు రూ.340 కోట్లతో ఎత్తిపోతల పనులకు శంకుస్థాపన చేసిన సీఎం వైఎస్ జగన్ పల్నాడు, ప్రకాశం జిల్లాల్లోని 73 వేల ఎకరాల ఆయకట్టుతో పాటు బొల్లాపల్లి మండలానికి సాగు, తాగు నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.
- గుంటూరు చానల్ విస్తరణకు ఆమోద ముద్ర వేసిన ప్రభుత్వం, గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని 48 వేల ఎకరాల కొత్త ఆయకట్టును వినియోగంలోకి తెస్తోందని జెడ్పీ చైర్‌పర్సన్ అన్నారు.

శింగరకొండ క్షేత్రాభివృద్ధికి సహకారం

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త చిన హనిమిరెడ్డి
- రూ.1.30 కోట్లతో చేపట్టనున్న నిర్మాణాలకు భూమిపూజ



నిర్మాణ శిలాఫలకం ఆవిష్కరిస్తున్న సమన్వయకర్త చిన హనిమిరెడ్డి

అద్దంకి: శింగరకొండ క్షేత్ర అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వైఎస్సార్ సీపీ అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి చెప్పారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన శింగరకొండ లక్ష్మీ నరసింహస్వామి క్షేత్రంలో దాతలు, దేవదాయ శాఖల నిధులతో నిర్మిస్తున్న నిర్మాణాలకు ఆయన శనివారం భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం దేవాలయాల పురోభివృద్ధికి పాటుపడిందన్నారు. శింగరకొండలో దేవదాయశాఖతోపాటు, దాతలు అందిస్తున్న సహాయ సహకారాలు మరువలేనివని అన్నారు. క్షేత్రాన్ని కమిటీ అధ్యక్షుడు నర్రావుల కొండలుతో కూడిన పాలకవర్గం అభివృద్ధి పథంలో నడిపిస్తోందన్నారు. వారిని అభినందిస్తున్నామని చెప్పారు. తరువాత దేవదాయశాఖ నిధులు రూ.30 లక్షలతో నిర్మించతలపెట్టిన మహామండపం, గురుస్వామి కుటుంబ సభ్యుల సహకారంతో రూ.30 లక్షలతో భక్తుల భోజనశాల, పట్టణానికి చెందిన దాత కంభంపాటి శ్రీనివాసరావుచే రూ.30 లక్షలతో భక్తుల వసతి గృహం, మాగులూరి అరుణా చంద్రారెడ్డి దంపతులు, కాకాని రాధాకృష్ణమూర్తి సౌజన్యంతో రూ.40 లక్షల వ్యయంతో అతిథి గృహం నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. భూమి పూజ అనంతరం దేవస్థానంలో ప్రత్యేకపూజలు చేశారు. కార్యక్రమంలో ఈవో కోటిరెడ్డి, దేవస్థాన కమిటీ చైర్మన్ నర్రావుల కొండలు, పార్టీ మండల కన్వీనర్ గుజ్జుల జగన్‌మోహన్‌రెడ్డి, దేవస్థాన మాజీ చైర్మన్ కోట శ్రీనివాసరావు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి, చిన్ని శ్రీమన్నారాయణ, శింగరకొండపాలెం సర్పంచ్ తిరుపతయ్య, గోపాలపురం సర్పంచ్ చౌదరిబాబు, రవిబాబు, వీరయ్య, అద్దంకి పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ డీ పద్మేశ్, మాజీ కౌన్సిలర్ హనుమంతరావు, సాంబిరెడ్డి ఊడత్తు సురేశ్, స్థానిక నాయకులు, దేవాలయ అర్చకులు పాల్గొన్నారు.

నేడు మల్లేశ్వర స్వామికి కుంభాభిషేకం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై మల్లేశ్వర స్వామి ఆలయంలో నూతన ధ్వజస్తంభ సహిత స్వర్ణ శిఖర కలశ స్థాపన, కుంభాభిషేకానికి దేవస్థాన వైదిక కమిటీ సుముహూర్తం ఖరారు చేసింది. ఆదివారం ఉదయం 11.45 నుంచి మధ్యాహ్నం 12.06 గంటల మధ్య ఈ పూజా కార్యక్రమాలు పూర్తిచేయాలని నిర్ణయించింది. పూజా కార్యక్రమాలకు దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ హాజరుకానున్నారు. ఏర్పాట్లను శనివారం దుర్గగుడి చైర్మన్ కె.రాంబాబు, ఈఓ కె.ఎస్.రామారావు పరిశీలించారు.

పూజా కార్యక్రమాలు ఇలా..

మల్లేశ్వరస్వామి ఆలయ పున నిర్మాణం పూర్తి కావడంతో స్వామి దర్శనానికి దేవస్థాన అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఆదివారం ఉదయం దేవతా మూర్తుల విగ్రహాలకు శయనావాసం, పూజా కార్యక్రమాలు, హోమాలను నిర్వహిస్తారు. యాగశాలలో పూర్ణాహుతి నిర్వహించిన అనంతరం అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని బాలాలయంలో పూజలు అందుకుంటున్న కలశాన్ని మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ మల్లేశ్వరాలయానికి తీసుకొస్తారు. భద్రపరిచిన పుణ్య జలాలతో సుముహూర్తాన కళాపకర్షణ నిర్వహించడంతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి సేకరించిన సముద్ర, నదీ, తీర్థ జలాలతో స్వామికి అభిషేకాలు నిర్వహిస్తారు. స్వామి ప్రధాన ఆలయంలో స్వర్ణ శిఖర ప్రతిష్ట నేపథ్యంలో ఆలయ శిఖరంపైకి ఎవరెవరూ వెళ్లాలనే దానిపై దేవస్థానం ప్రొటోకాల్ రూపొందించింది.

ప్రతి ఇంటికీ సురక్షిత నీటి సరఫరా

జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా

బాపట్ల: సామాజిక ఒప్పంద విధానంతో ఇంటింటికి కొళాయి కనెక్షన్ల ద్వారా సురక్షిత నీటిని సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. జలజీవన్ మిషన్‌లో సామాజిక ఒప్పంద విధానంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జలజీవన్ మిషన్ పనులపై ప్రజలకు అవగాహన కల్పించడానికే సామాజిక ఒప్పంద విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. వేసవి నాటికి ఇంటింటికి కొళాయి కనెక్షన్లు ఇచ్చే ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాలలోని మహిళలను జల సంఘాలలో సభ్యులుగా చేర్చామన్నారు. జిల్లా వ్యాప్తంగా 441 జల సంఘాలను నియమించామన్నారు. రూ.ఐదు లక్షల లోపు విలువైన పనులను జల సంఘాలకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఆ సంఘాల ద్వారా పనులు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఇప్పటికే జల సంఘాలలోని సభ్యులకు శిక్షణలు ముగిశాయన్నారు. రెండు లక్షల 24 వేల131 కొళాయి కనెక్షన్లు ఇవ్వడానికి సమగ్ర ప్రణాళిక రూపొందించుకోవాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 1,155 పనులను రూ.53.432 కోట్ల నిధులతో చేపడుతున్నామని వివరించారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ విద్యాసాగర్, ప్రకాశం జెడ్పీ సీఈవో జాలిరెడ్డి, డ్వామా పీడీ అర్జునరావు, డీఆర్‌డీఏ పీడీ సీహెచ్ కృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

సాధారణ ఎన్నికలకు వనరులు సమకూర్చుకోవాలి

రానున్న సాధారణ ఎన్నికల నిర్వహణకు అన్ని వనరులు సమకూర్చుకుని అధికారులు సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా అన్నారు. నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, ఏఈఆర్‌ఓల సమావేశం శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ ఏ సమయంలో వచ్చినప్పటికి జయప్రదంగా ఎన్నికలు నిర్వహించడానికి అధికారులు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని అన్నారు. ఓటర్ల జాబితాలో చేర్పులు, సవరణల కోసం నమోదైన దరఖాస్తులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని ఆదేశించారు. రానున్న 15 రోజులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమయ్యే ఎనిమిది రోజుల ముందు వరకు నూతన ఓటర్ల చేర్పులకు అనుమతి ఉంటుందన్నారు. మృతుల ఓట్ల తొలగింపులో రెండు శాతం మించితే ఈఆర్‌ఓలు స్వయంగా పరిశీలించి వ్యక్తిగత బాధ్యతతో చర్యలు తీసుకోవాలన్నారు. రూట్ మ్యాప్ పంపాలని, కమ్యూనికేషన్ వ్యవస్థపై రూపొందించిన ప్రణాళికపై ఈనెల 20వ తేదీ నాటికి నివేదిక ఇవ్వాలన్నారు. మైక్రో అబ్జర్వర్లు, వెబ్ కాస్టింగ్, వీడియోగ్రాఫర్లు, స్వీప్ క్యాంపస్ అంబాసిడర్లు, బూత్ స్థాయి అవగాహన బృందాలను ఈనెల 26వ తేదీలోగా నియమించుకోవాలన్నారు. ఒక్కొక్క నియోజకవర్గానికి తొమ్మిది చొప్పున ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లను నియమించాలని ఈఆర్‌ఓలను ఆదేశించారు.

నివేశన స్థలాలు పంపిణీ చేయాలి

అర్హులైన పేదలందరికీ ఇంటి నివేశన స్థలాలు ఈనెల 20వ తేదీన పంపిణీ చేయడానికి అధికారులు ఏర్పాట్లు చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సీహెచ్ శ్రీధర్ తెలిపారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఆన్‌లైన్ లో నిక్షిప్తం చేయాలన్నారు. తక్షణమే వారికి పట్టాలు ఇచ్చే ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సీహెచ్ సత్తిబాబు, జిల్లా అధికారులు, ఈఆర్వోలు, ఏఈఆర్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణహిత జీవనశైలి అలవర్చుకోవాలి


మాట్లాడుతున్న ఏపీ నేషనల్ గ్రీన్‌కోర్ రాష్ట్ర సంచాలకులు పి.స్రవంతి

చీరాల అర్బన్: పర్యావరణ హిత జీవనశైలి అలవర్చుకోవాలని ఏపీ నేషనల్ గ్రీన్‌కోర్ రాష్ట్ర సంచాలకులు పి.స్రవంతి అన్నారు. శనివారం ఆమె చీరాల మండలం, పట్టణ ప్రాంతంలోని పలు పాఠశాలలను సందర్శించారు. చీరాల మండలంలోని తేజ స్కూల్, చీరాల పట్టణంలోని విజ్ఞానభారతి, భాష్యం హైస్కూళ్లను ఆమె సందర్శించారు. జిల్లాలో అమలు చేస్తున్న పర్యావరణ అవగాహన కార్యక్రమాల గురించి చర్చించారు. ఎకో క్లబ్‌ల నిర్వహణ తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మిషన్ లైఫ్ 2023–28 కింద పర్యావరణ హితజీవన శైలిని విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. త్వరలో శిక్షణ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 'పర్యావరణ విద్య' కార్యక్రమం అమలు చేస్తున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. ఎంఈఓ పి.సుబ్రహ్మణ్యేశ్వరరావు, గ్రీన్‌కోర్ జిల్లా సమన్వయకర్త పవని భానుచంద్రమూర్తి, ప్రాజెక్టు ఆఫీసర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు నగర పాలక సంస్థ

ఆర్.ఓ.సి.నెం.785720/2024/A2-II తే. 16-02-2024.

టెండరు కం బహిరంగ వేలము నోటీసు

గుంటూరు నగర పాలక సంస్థకు చెందిన మార్కెట్లు, మరుగుదొడ్లు, సైకిల్ స్టాండ్లు, మొ॥ వాటికి ది.01-04-2024 నుండి 31-03-2025 వరకు లీజు నిర్వహించుకొనుటకు టెండరు కం బహిరంగ వేలం ది. 27-02-2024 న ఉదయం గం॥ 11.00ల నుండి 11.30 ల వరకు మునిసిపల్ [illegible] సీల్డు టెండర్లు స్వీకరించబడును మరియు అదేరోజు గం.11.30ల నుండి బహిరంగ వేలం నిర్వహించబడును. బహిరంగవేలం పూర్తయిన తదుపరి [illegible] సీల్డు టెండర్లు తెరువబడును.

క్ర. సం	ఐటం. సం.	ఐయిటమ్‌ములు	ధరావత్తు మొత్తము (రూ.)	సాల్వెన్సీ/ సెక్యూరిటీ డిపాజిట్లు (రూ.)	లీజు కాలము
1	1	ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా గల డా॥ కొల్లి శారదా హోల్ సేల్ కూరగాయల మార్కెట్టులో రుసుము వసూలు చేసుకునే హక్కు	5,00,000/-	10,00,000/-	01-04-2024 నుండి 31-03-2025 వరకు
2	4	విజ్ఞాన మందిరము రోడ్డులో గల మరుగుదొడ్లు నిర్వహించి రుసుము వసూలు చేసుకునే హక్కు	1,00,000/-	2,00,000/-	01-04-2024 నుండి 31-03-2025 వరకు
3	5	[illegible] మార్కెట్ సెల్లార్ నందు సైకిల్ స్టాండు నిర్వహించి రుసుము వసూలు చేసుకునే హక్కు (ప్రస్తుతము [illegible])	2,00,000/-	4,00,000/-	01-04-2024 నుండి 31-03-2025 వరకు
4	6	పాత ఆసుపత్రి వద్ద గల కూరగాయల మార్కెట్ నందు రుసుము వసూలు చేసుకునే హక్కు	50,000/-	1,00,000/-	01-04-2024 నుండి 31-03-2025 వరకు
5	7	[illegible] మార్కెట్టు (అరండల్ పేట 1వ లైను) నందు రుసుము వసూలు చేసుకునే హక్కు	10,000/-	20,000/-	01-04-2024 నుండి 31-03-2025 వరకు
6	9	తహసిల్దారు గుంటూరు వారి ఆఫీసు వద్ద గల మరుగుదొడ్లు నిర్వహించి రుసుము వసూలు చేసుకునే హక్కు	20,000/-	40,000/-	01-04-2024 నుండి 31-03-2025 వరకు
7	10	పాత ఆసుపత్రి వద్ద గల మరుగుదొడ్లు నిర్వహించి రుసుము వసూలు చేసుకునే హక్కు	10,000/-	20,000/-	01-04-2024 నుండి 31-03-2025 వరకు
8	11	నాజ్ సెంటర్ వద్ద గల మరుగుదొడ్లు నిర్వహించి రుసుము వసూలు చేసుకునే హక్కు	10,000/-	20,000/-	01-04-2024 నుండి 31-03-2025 వరకు
9	13	గాంధీ పార్కు నందు గల క్యాంటీన్ నిర్వహించి రుసుము వసూలు చేసుకునే హక్కు	50,000/-	1,00,000/-	01-04-2024 నుండి 31-03-2025 వరకు
10	19	[illegible] 6 ప్రదేశములలో రుసుము వసూలు చేసుకునే హక్కు. ([illegible])	30,000/-	60,000/-	01-04-2024 నుండి 31-03-2025 వరకు
11	20	గాంధీ పార్కు వద్ద గల మరుగుదొడ్లు నిర్వహించి రుసుము వసూలు చేసుకునే హక్కు	1,00,000/-	2,00,000/-	01-04-2024 నుండి 31-03-2025 వరకు
12	21	[illegible] బజారు వద్ద గల మరుగుదొడ్లు నిర్వహించి రుసుము వసూలు చేసుకునే హక్కు	20,000/-	40,000/-	01-04-2024 నుండి 31-03-2025 వరకు
13	22	[illegible] ప్యాలెస్ వద్ద గల మరుగుదొడ్లు నిర్వహించి రుసుము వసూలు చేసుకునే హక్కు	20,000/-	40,000/-	01-04-2024 నుండి 31-03-2025 వరకు
14	23	యన్.టి.ఆర్. బస్టాండ్ వద్ద గల మరుగుదొడ్లు నిర్వహించి రుసుము వసూలు చేసుకునే హక్కు	50,000/-	1,00,000/-	01-04-2024 నుండి 31-03-2025 వరకు
15	24	డా॥ కొల్లి శారద వెజిటబుల్ మార్కెట్ వద్ద గల మరుగుదొడ్లు నిర్వహించి రుసుము వసూలు చేసుకునే హక్కు	50,000/-	1,00,000/-	01-04-2024 నుండి 31-03-2025 వరకు
16	25	గాంధీ పార్కు నందు [illegible] పార్కింగ్ నిర్వహించి రుసుము వసూలు చేసుకునే హక్కు. [illegible] వాహనములు మొదలగునవి	50,000/-	1,00,000/-	01-04-2024 నుండి 31-03-2025 వరకు
17	26	[illegible] మార్కెట్ చెత్త [illegible] మరియు [illegible] రుసుము వసూలు చేసుకునే హక్కు	1,00,000/-	2,00,000/-	01-04-2024 నుండి 31-03-2025 వరకు
18	27	రంజాన్ పండుగ సందర్భంగా రెడ్ ట్యాంక్ సమీపములో గల స్థలములో తాత్కాలిక ఆక్రమణ ఫీజు వసూలు చేసుకునే హక్కు. (1) ఐయిటమ్ నెం.1 40 అ X 108 అ = 480 చ. గజములు	25,000/-	50,000/-	2024 సం॥ రంజాన్ పండుగ దినములలో
19	27	రంజాన్ పండుగ సందర్భంగా రెడ్ ట్యాంక్ సమీపములో గల స్థలములో తాత్కాలిక ఆక్రమణ ఫీజు వసూలు చేసుకునే హక్కు. (2) ఆయిటమ్ నెం.2 77 అ X 49 అ = 419 చ. గజములు	25,000/-	50,000/-	2024 సం॥ రంజాన్ పండుగ దినములలో

ఇతర వివరముల కొరకు నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగము నందు కార్యాలయపు పనివేళల యందు ఎ 2 II గుమస్తా వారిని సంప్రదించవలెను.

సం/ కమీషనరు, గుంటూరు నగరపాలకసంస్థ

పర్చూరులో బాలాజీ విజయం నల్లేరుపై నడకే

ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి

కారంచేడు: వైఎస్సార్ సీపీ పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్తగా నూతనంగా నియమితులైన యడం బాలాజీ విజయం నల్లేరుపై నడక వంటిదేనని పార్టీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర ప్రభుత్వ మార్కెటింగ్, కో–ఆపరేటివ్ సొసైటీ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. శనివారం తాడేపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయం వద్ద బ్రహ్మానందరెడ్డిని యడం బాలాజీ కలసి ఆయన సహకారం కోరారు. ఇద్దరిమధ్య పార్టీకి సంబంధించిన అనేక విష యా లు చర్చకు వచ్చాయి. బత్తుల బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ బాలాజీ తండ్రి యడం చినరోశయ్య చీరాల ప్రాంత అభివృద్ధిలో తనదైన ముద్రను వేసుకున్నారన్నారు. దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలకు అనుగుణంగా నడుచుకునే బాలాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వెంట నడిచారన్నారు. 2014 లో చీరాల నుంచి పోటీ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాబోయే 2024 ఎన్నికల్లో పర్చూరు నియోజకవర్గం నుంచి గెలుపొందడం పెద్ద విషయమేమీ కాదన్నారు. అందిరినీ కలుపుకొపోయే మనస్తత్వం ఉన్న బాలాజీ ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ, ప్రజాసేవలో తనదైన ముద్రను వేసుకుంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.


యడం బాలాజీని అభినందిస్తున్న బత్తుల బ్రహ్మానందరెడ్డి

పార్టీ విజయానికి సమష్టిగా పనిచేద్దాం..

కారంచేడు: రాబోయే ఎన్నికల్లో సమష్టి కృషితో కలసి పనిచేసి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీని గెలిపించి జగనన్నకు బహుమతిగా ఇద్దామని పార్టీ పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త యడం బాలాజీ అన్నారు. శనివారం ఆయన అడుసుమల్లి గ్రామంలోని ఉమ్మడి ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రావి రామనాథంబాబును కలిశారు. వీరిద్దరు నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులను చర్చించారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరిని కలుపుకొనిపోతూ, పార్టీ విజయానికి సమష్టిగా పనిచేద్దామన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు యార్లగడ్డ రజనీ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు, మాజీ వైస్ ఎంపీపీ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, టీసీ నాయకులు వెంపరాల సుబ్బారాయుడు, పేర్లి సుబ్బారావు, నూతలపాటి జోసేష్, మీరయ్య, తేళ్ల చింపిరమ్మ, నందిపాటి సుబ్రమణ్యం పాల్గొన్నారు.

ఎన్‌సీసీ సర్టిఫికెట్‌తో పలు ప్రయోజనాలు

గుంటూరు గ్రూపు కమాండర్ చంద్రశేఖర్

చీరాల టౌన్: ఎన్‌సీసీ సర్టిఫికెట్‌తో అనేక ప్రయోజనాలు ఉన్నాయని.. క్యాడెట్లకు వచ్చే సీ–సర్టిఫికెట్ ద్వారా త్రివిధ దళాల్లో చేరి దేశానికి సేవ చేయడంతో పాటుగా ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల్లో రాయితీలు లభిస్తాయని ఎన్‌సీసీ గుంటూరు గ్రూపు కమాండర్ కల్నల్ ఎస్ఎం చంద్రశేఖర్ సూచించారు. శనివారం స్థానిక వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాలలో ఏపీ, తెలంగాణ ఎన్‌సీసీ డైరెక్టరేట్, గుంటూరు గ్రూపు సంయుక్త ఆధ్వర్యంలో చీరాల 23 ఆంధ్రా ఎన్‌సీసీ బెటాలియన్ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ–సీ సర్టిఫికెట్ పరీక్ష నిర్వహించారు. రెండు దశల్లో నిర్వహించే ఈపరీక్షకు చీరాల, ఒంగోలు, తెనాలి, నరసరావుపేట ప్రాంతాల్లోని ఎన్‌సీసీ మూడో సంవత్సరం పూర్తి చేసుకున్న 404 మంది క్యాడెట్లు పాల్గొన్నారు. సీ సర్టిఫికెట్ పరీక్షలో క్యాడెట్లకు గ్రౌండ్ టెస్ట్‌లో భాగంగా డ్రిల్, వెపన్ ట్రైనింగ్, మ్యాప్ రీడింగ్, ఫీల్డ్ క్రాఫ్ట్, బ్యాటిల్ క్రాఫ్ట్ పరీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌సీసీ ద్వారా ఉజ్వల భవిత ఉంటుందని, త్రివిధ దళాలైన ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లలో ఉద్యోగాలు పొందడంతో పాటుగా ఉత్తమ ప్రతిభ చూపిన వారు ఆర్మీ అధికారులుగా ఎంపికవుతారన్నారు. కఠోర శిక్షణకు, శారీరక ధృఢత్వం, నాయకత్వ లక్షణాలు, సమాజ సేవా కార్యక్రమాలు చేసేందుకు ఎన్‌సీసీ దోహదపడుతుందన్నారు. ఈ సర్టిఫికెట్ రాత పరీక్షను పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో 25 ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సింధు, 23 ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ సునీల్ గౌతమ్, ఆర్మీ అధికారులు, ఎన్‌సీసీ అధికారులు, క్యాడెట్లు పాల్గొన్నారు.

మద్యం మత్తులో యువకుడు మృతి

జే.పంగులూరు: మద్యం మత్తులో ఓ యువకుడు మృతి చెందిన ఘటన శనివారం మండల పరిధిలోని పంగులూరు గ్రామంలోని భీమలింగేశ్వరస్వామి వారి దేవాలయం సమీప పొలాల్లో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. మండలంలోని జనకవరం గ్రామానికి చెందిన నూతలపాటి సుబ్బారావు (26) అనే యువకుడు మద్యానికి బానిసై జులాయిగా తిరుగుతుంటాడు. శుక్రవారం పంగులూరులోని ఓ మద్యం దుకాణంలో మద్యం కొనుగోలు చేసి పూటుగా తాగినట్లు స్థానికులు తెలిపారు. అదేరోజు మధ్యాహ్నం సమయంలో ఆలయంలోని చెట్టుకింద నిద్రపోయాడని తెలిపారు. సాయంత్రం నుంచి ఆ ప్రాంతంలో కనిపించలేదన్నారు. మద్యం మత్తులో పొలాల్లోకి వెళ్లి చనిపోయి ఉంటాడని స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న బంధువులు ఆటోలో మృతదేహాన్ని స్వగ్రామం తీసుకువెళ్లారు.

ఈఈ మెరిట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న కన్వీనర్ శ్రీనివాస చంద్రమూర్తి

బల్లికురవ: ఎడ్యుకేషనల్ ఎపీఫని మెరిట్ టెస్ట్ (ఈఈఎంటీ)లో మండల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈనెల 8వ తేదీన 7వతరగతి విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో జరిగిన ఈ ఆన్‌లైన్ పరీక్షలో జిల్లాస్థాయిలో కొప్పరపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. శనివారం విజయవాడలో నిర్వహించిన అభినందన సభలో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేష్‌కుమార్ పాల్గొని విద్యార్థులకు నగదు, ప్రశంసాపత్రం, మెమొంటో అందజేశారు. గొంతు భరత్ రెండో స్థానంలో నిలవగా రూ.4 వేలు నగదు, మూడోస్థానం సాధించిన పి.లక్ష్మి, అమూల్యకు రూ.3వేలు నగదు, మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన కూకట్లపల్లి విద్యార్థి సురభి విల్సన్‌కు నగదు పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో కన్వీనర్ పుట్టంరాజు శ్రీనివాస చంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ విజేత సెయింట్ ఆన్స్


విజేతలతో కళాశాల యాజమాన్యం

వేటపాలెం: రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో వేటపాలెం సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ జట్టు విజేతగా నిలిచిందని కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్.లక్ష్మణరావు, పీడీ శ్రీనివాసరావులు శనివారం తెలిపారు. గుంటూరులో ఆర్‌వీఆర్ అండ్ జేసీ స్పోర్ట్స్ ఫెస్ట్–2024లో భాగంగా ఈనెల 15,16 తేదీల్లో వాలీబాల్ పోటీలు జరిగాయని, ఈ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 24 కళాశాలల నుంచి వాలీబాల్ జట్లు పాల్గొన్నాయని తెలిపారు. ఫైనల్లో ఆర్‌వీఆర్ అండ్ జేసీ జట్టును ఓడించి సెయింట్ ఆన్స్ జట్టు విజేతగా నిలిచిందన్నారు. విన్నర్స్‌గా నిలిచిన జట్టుకు రూ.10వేలు నగదు బహుమతితో పాటు క్రీడాకారులకు సర్టిఫికెట్స్ బహూకరించినట్లు తెలిపారు. క్రీడాకారులను ప్రిన్సిపాల్ ఎం.వేణుగోపాలరావు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్‌వీ రమణమూర్తి, ఈఈఈ విభాగాధిపతి ఎస్.అనిల్‌కుమార్, మెకానికల్ విభాగాధిపతి లక్ష్మీతులసి అభినందించారు.